తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
24 ఏప్రిల్ 2025
పేజీలు : 8



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే

# ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

### సీ.ఎం.ఆర్.ఎఫ్ అండ్ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ




ఎలిగేడు,ఏప్రిల్ 23(జనంసాక్షి) : ఎలిగేడు మండలం, బురహానిమియాపేట,సుల్తాన్ పూర్ గ్రామాలల్లో ఐకేపీ,సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎలిగేడు మండలంలోని మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 24 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 24,02,784/-24 లక్షల 2 వేల 784 రూపాయల విలువ గల చెక్కులను 69 మంది లబ్ధిదారులకు 20,27,500 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేశారు. అంతకు ముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోవ తరగతిలో 10 జీపి సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే విజయ రమణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేదప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది తోడ్పాటును అందిస్తుందని పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూ. ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యం తో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు,తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఫ్రీగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎ. ఎ. పి నిధులు, స్పెషల్ ఫండ్స్ ద్వారా నూతన వంట గది, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు మరియు ఇతర పనులకు 43,00,000/- లక్షల రూపాయల నిధులతో బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తానే స్వయంగా భోజనాన్ని వడ్డించిన ఎమ్మెల్యే విజయరమణ రావు,ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బషీర్,ఎంపీడీఓ భాస్కర్ రావు, డి ఈ దేవందర్, ఏఈ రవీందర్,ఏపీఎం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమా రాజశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు,అర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, కొండా తిరుపతి గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, గోపు విజయ భాస్కర్ రెడ్డి, థాంపర్తి వెంకీటేశ్వే ర్ రావు, బూర్ల సత్యనారాయణ,నరహరి సుధాకర్ రెడ్డి, పుల్లరావు, పర్శరాములు, సంపత్ రావు, వెంకన్న, రాజిరెడ్డి, దేవరాజు, అమ్ముల రమేష్,ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సు : కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**గాంధారి, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా బుధవారం సదాశివనగర్, గాంధారి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు..భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సదాశివనగర్, గాంధారి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని, చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో



భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ మిగతా 2లో

#### తీవ్రకాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు

### సగం జీతంతో ప్రత్యేక సెలవు..

- ✧ ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం..
- ✧ గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయవ్యాధి చేరిక..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తీవ్రకాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్రకోశవ్యాధులు, ఎయిడ్స్, మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని, వ్యాధి



నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్‌డిఏలో 50 శాతం) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు. సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పియం) ఏప్రిల్ 23న ఈ సర్కులర్‌ను జారీ చేశారు.



## భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సు

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. గాంధారి లో జరిగిన సమావేశంలో రైతు రాజన్న మాట్లాడుతూ, పేద రైతులను దృష్టిలో పెట్టుకొని భూ భారతి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతు లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ, ప్రజలు రైతులు సామరస్యంగా, ఓర్పుతో భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని, చట్ట ప్రకారం భూములు సంక్రమిస్తాయని తెలిపారు. ముకుంద రావు మాట్లాడుతూ, ధరణీ వ్యవస్థ వైఫల్యాలు చెందిందని , ధరణీ వలన పెద్దోడికి లాభం పేద వాడికి అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నైని కోల్ బ్లాక్ ఘనత కాంగ్రెస్, ఐఎన్టియుసిదే

- ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్
- ఆర్జీ-2 ఏరియాలో బాయ్ బాట కార్యక్రమం

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
గత అనేక సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న నైనీ కోల్ బ్లాక్కు అన్ని అనుమతులు తీసుకువచ్చి,ఉత్పత్తిని ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టియుసిదేనని అర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం అర్జీ-2 ఏరియా ఓసీపీ-3, కృషి భవన్, బేస్ వర్క్‌షాప్‌లలో బాయిబాట కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ కార్మిక సంఘం చేయని విధంగా సింగరేణి పురోగభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నది మా ప్రభుత్వమేనని కొనియాడారు. నైనీ బ్లాక్ ఓపెనింగ్ కోసం తమ నాయకుడు జనక్ ప్రసాద్ కృషి ఎంతో ఉందన్నారు. సింగరేణిలో కార్మికులు సమస్యలతో సతమవుతమవుతున్నారని పలుమార్లు ఎన్నో సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా తయారైందన్నారు. ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మిక వర్గ సమస్యలను పరిష్కారం చేయడంలో లేదని మండిపడ్డారు. ఓసిపి-3లోని క్యాంటీన్, రెస్ట్ హాల్లో కనీసం కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయకపోవడంచేత ఉక్క పోతతో కార్మికులు సతమతమవుతున్నారన్నారు. తమ యూనియన్ పక్షాన ఉత్పత్తికి అన్ని విధాల సహకరిస్తున్నప్పటికీ , కొంతమంది అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో అశ్రద్ధగా వ్యవరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ అత్యవసర సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. లేనియెడల భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పాజెక్టు సెక్రెటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎండి అక్రమ్, కొత్త సత్యనారాయణ రెడ్డి, నాచగోని దశరథం గౌడ్, కర్క శ్రీనివాస్, సాలిగామ మల్లేష్, మేకల శ్రీనివాస్, ఆకుల రాజిరెడ్డి, తోకల సమ్మయ్య, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ బలరామ్..




**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్‌గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పిపి, పా) కె.వెంకటేశ్వర్లు, సిపిపి ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 1975వ సంవత్సరంలో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాక సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివిన అనేకమంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారు. నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాలగా, పీజీ కళాశాలగా కూడా ఎదిగింది. తొలుత ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉంది. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. హాస్టల్ వసతి, క్రీడా మైదానాలు, మంచి ప్రయోగశాలలు,ఆడిటోరియం వంటి అత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఈ కళాశాల కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో చదువులోనూ, క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తూ వస్తోంది. గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునా పలురకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలలో సింగరేణి విజయదుందుభి..

- అత్యుత్తమ ఫలితాలు సాధించిన సింగరేణి మహిళా జూనియర్ కళాశాల..
- ఇంటర్ ద్వితీయలో 80శాతం..
- ఇంటర్ ప్రథమలో 73శాతం ఉత్తీర్ణత..
- ఇంటర్ విద్యార్థిని హాసిని 992 మార్కులతో సరికొత్త రికార్డు..
- రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు..
- అభినందనలు తెలిపిన సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.0 7% సాధించి తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూనియర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బై.పి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పీ.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నశ్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

**ఛైర్మన్ అభినందనలు:** సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ఇచ్చిన స్ఫూర్తితో సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్ (పిపి, పా) కే.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలిపారు.




## విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో చదవాలి

### రామగిరి మండల విద్యాధికారి కొమురయ్య

### ఘనంగా శాంతినికేతన్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
పారిశ్రామిక ప్రాంతంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి గ్రాడ్యుయేషన్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగిరి మండల విద్యాధికారి అనగందుల కొమురయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్‌ని పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులను ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిల్లలు వారు ఎంచుకున్న మార్గంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. చిన్నప్పటినుండే ఇలాంటి వినూత్న కార్యక్రమాలు వివిధ పాఠశాలలు చేపట్టడం వలన పిల్లలకు క్రమశిక్షణ అలవాటు పడుతుందన్నారు. ఆనంతరం చిన్నారులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో టీ. రాజయ్య, అంజలీ, పి. పాపిరెడ్డి, సుభద్ర, రమాదేవీ, ఆర్. సారయ్య, మీర్జా బేగ్, పీఈటీ సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే మజ్దూర్ పోస్టులకు రాత పరీక్షలు



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
ఆర్జీ-2 ఏరియాలోని సింగరేణి హైస్కూల్‌లో సర్వే మజ్దూర్ పోస్టులకు బుధవారం రాత పరీక్షలు యాజమాన్యం నిర్వహించింది. సెక్టార్-3 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో మూడు ఇంటర్నల్ సర్వే మజ్దూర్ పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించగా ఈ పరీక్షలకు 90 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని 80 మంది పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్), ఎస్. అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, పాఠశాల హెచ్ఎం ఎన్. సుందర్ రావు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండ ఉష్ణోగ్రతల దృష్ట్యా కార్మికుల సంక్షేమాలను మెరుగుపరచండి

## ఆర్జీ-2 సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** పెరుగుతున్న ఎండ ఉష్ణోగ్రతల దృష్ట్యా కార్మికుల సంక్షేమాలను మెరుగుపరుచాలని ఆర్జీ-2 సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ యాజమాన్యాన్ని కోరారు. బుధవారం ఓసీపీ-3 కృషి భవన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలుసమస్యలపై గని మేనేజర్ భరత్ కుమార్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉండి ఉష్ణోగ్రత పెరుగుతున్నందున ప్రాజెక్టులోని కార్మికులందరికీ రెస్ట్ హాల్లో, క్యాంటీన్‌లో ఎసీలు లేదా కూలర్లు ఏర్పాటు చేయాలని, మొదటి, రెండవ బదిలీ పని వేళలను మార్చాలని, క్వారీలో ఫస్ట్ ఎయిడ్ స్టేషన్ అందుబాటులో ఉంచి ఫస్ట్ ఎయిడ్ పర్సన్ ఏర్పాటు చేయలని, క్యాంటీన్ ఆవరణలో ఉన్న ఆర్వో ప్లాంట్ నీరు కార్మికులందరికీ సరిపోవడం లేదని, మరొక ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, స్టోర్ రూమ్ నందు సేఫ్టీ హెల్మెట్, సేఫ్టీ షూస్, కూల్‌వాటర్ బాటిల్స్, హ్యాండ్ బ్లౌసేస్, డస్ట్ మాస్క్, తదితర వస్తువులను అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. హెవీ ఎక్విప్మెంట్ మిషనరీ యొక్క స్పేర్స్ తెప్పించి రిపేర్స్ చేయించాలని, రెస్ట్ హాల్ కార్మికులకు సరిపోవడం లేనందున కార్మికులు చెట్ల కింద, బైక్ షేడ్లలో ఎండకు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారంగం, పర్స వినేష్, అట్ల సంపత్, ఆర్. రామ్‌ప్రసాద్, శివకుమార్, సంతోష్, బానోత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రత దృష్ట్యా కార్మికుల పని వేళలను మార్చాలి

### ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ఎండ తీవ్రత దృష్ట్యా కార్మికుల పని వేళలను మార్చాలి ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. బుధవారం ఆర్జీ-3 ఓసీపీ-1 సైట్ కార్యాలయంలో పలు సమస్యల విషయంలో గేట్ మీటింగ్‌లో మాట్లాడుతూ ఎండ తీవ్రత దృశ్య పని వేళలను మార్చాలని, గత సంవత్సరం నుంచి ఉన్న కూలర్ల నుండి చెడు వాసన వస్తుందన్నారు. ఈయేడు కాంట్రాక్టర్ కూలర్ బిగింపులో ముందు రాకపోవడంతో యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకొని మిగతా కూలర్లను శుభ్రపరచి వెంటనే బిగింపు చేపట్టాలని, ఎండలు వేడి అధికమవుతుండగా డంపర్‌లలో ఐడీల్లో కూలింగ్ సరిగా పనిచేయడం లేదని, హాల్లోడు మెయింటెనెన్సులో గ్రేడర్లు, డోజర్ల వినియోగం పెంచాలని కార్మికుల పక్షాన యాజమాన్యానికి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నమ్మకంతో గెలిపించిన కార్మికుల పక్షాన నిరంతరం ఐఎన్టియూసి పరంగా నిరంతరం పని చేస్తామని, సింగరేణి పెన్షన్ పెంపుదల విషయంలో నేటి మన పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, సింగరేణి కార్మికుల,కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపుదలకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి గుడిగంటి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రభంజనం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో వివిధ కళాశాలలో చదువుతున్న ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో లయన్స్ క్లబ్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల సంయుక్తంగా ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, లయన్స్ క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తూ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను నెరవేర్చాలని కోరారు.భవిష్యత్తులో చక్కటి ప్రతిభ పాటవాలు ప్రదర్శిస్తూ, ఉత్తమ పౌరులుగా సమాజం గర్వించే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు.మార్కులు సాధించిన విద్యార్థులలో బి శ్రీనిధి 458, శశి కుమార్ 467, సాయి విష్ణు 464, సాయి అవినాష్465, బి అభిరామ్ 467, డి శ్రీజ 466, ఏ రోహిత్451, అమూల్య 471, శ్రీ సంజన465, జి సాయినాథ్ రెడ్డి 455, విశ్వతేజ 468,పి స్వేచ్ఛ 990, శివకుమార్ 978, సుశాంత్ 977, ఓ కావ్య 972 ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,లయన్స్ క్లబ్ సభ్యులు ఆడెపు సదానందం, పెరుమండ్ల హర్ష చక్రవర్తి, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్, దావల్ల నరేందర్ తో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఎలగందుల మల్లేశం రాజేశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మల్లేశం మాట్లాడుతూ పెళ్లిరోజు, జన్మదిన వేడుకలకు ఎలాంటి వృధా ఖర్చులు చేయకుండా ఇలాంటి అనాధ పిల్లలకు వికలాంగులకు అన్నదానం చేయాలని, అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజకుమార్. బిజెపి నాయకులు కందునూరి కుమార్, కొలిపాక రవీందర్,సుంక వేణు,చొప్పరి సుమన్, శివ, రమేష్, పునరావాస కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** పట్టణములో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహగంవ్ వద్ద టూరిస్ట్‌లపై దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకున సంఘటన యావత్ భారత దేశాన్ని కలిచి వేసిందన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తుమన్నారు. ఈ ఉగ్రవాద దాడికి నైతిక బాధ్యత వహిస్తూ దేశ ప్రధాని మోడీ, దేశ హెూం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, జీ. రాజేశ్, బీ. శంకర్ నాయక్, నాయకులు దేవనపల్లి చక్రపాణి, రాజు, రాములు, తిరుపతి రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, రాజు కుమార్, తిరుపతి, కేశవులు, సారయ్య, అప్సర్, రాకేష్, ఇరికి రాజేశ్వరి, బండారి సునీత తదితరులు పాల్గొన్నారు.

## 11 లక్షల 94 వేల 180 రూపాయల అక్రమ ఆర్&ఆర్ ప్యాకేజ్ సొమ్ము రికవరీ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** జిల్లాలో ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి నిర్వహించిన భూసేకరణలో జరిగిన అక్రమ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపుల నుంచి 11 లక్షల 94 వేల 180 రూపాయల సొమ్ము రికవరీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని (మంగళం పల్లి గ్రామం ) నందు గతంలో సింగరేణి కొరకు జరిగిన భూసేకరణ లో మరణించిన వారి పేరు పై మంజూరైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి నిధులు 11 లక్షల 94 వేల 180 రూపాయలను అక్రమాలకు పాల్పడి, నకిలీ రికార్డు సృష్టించి తప్పుడు గుర్తింపు పత్రాలను ఉపయోగించి బ్యాంక్ ఖాతాను ప్రారంభించి, చట్ట విరుద్ధంగా తీసుకున్నారని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తేల్చిందని, వీరు అందించిన నివేదిక ప్రకారం ఆ సొమ్ము రికవరి వసూలు చేశామని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నివేదిక ప్రకారం అక్రమాలకు పాల్పడిన కల్వల సునీల్ కుమార్, కల్వవిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ల అనిల్ కుమార్, కల్వల విలీషా,కనుకుంట్ల శ్రీనివాస్, కూర్ర రాజేందర్, మోడీ శ్రీనివాస్ పై మంథని రెవిన్యూ డివిజన్ అధికారి గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 'ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చదివించాలి'

- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



**పెద్దపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం)లో బుధవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పిటిఎం) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలో చేబట్టబోయే కార్యక్రమాలపై చర్చించి, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఎఎంసి చైర్ పర్సన్ పెండ్లి స్వరూప, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పలువురు పాల్గొన్నారు.

## ఛత్తీస్ ఘడ్ కర్రెగుట్టలో కాల్పులు నిలిపివేయాలి

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కాల్పుల విరమణ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర గడ్చిరోలి,తెలంగాణ, ఒడిస్సా రాష్ట్ర అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని గత కొన్ని రోజులుగా దేశంలోని మేధావులు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులు, రచయితలు, ఎడిటర్లు, రాజ్యాంగాన్ని ఐదవ షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ పెసా చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసి హననాన్ని ఆపి వేయాలని, మావోయిస్టు ఉద్యమకారులను హతమార్చడాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. సమావేశంలో పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, యాదవనేని పర్వతాలు, సత్యనారాయణ, కె. విశ్వనాథ్, బాలసాని రాజయ్య, గాండ్ల మల్లేశం, మార్వాడీ సుదర్శన్, రామిల్ల బాపు, ముడిమడుగల మల్లయ్య, పొన్నం రాజమల్లయ్య, వెల్తురు సదానందం, రత్న కుమార్, పులిపాక రవిందర్, పుట్ట రాజన్న పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని అమలు చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** జీవనభృతి సంవత్సరానికి 12000/-రూ అమలు చేయాలని, రెండు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కార్మికుల డబ్బులు విడుదల చేయాలని, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం. నిజామాబాద్ రూరల్ కామారెడ్డి జిల్లా సంయుక్త ఉపాధ్యక్షుడు బి కిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 60% మంది వ్యవసాయంపైన ఆధారపడి బ్రతుకుతున్నారని. ఇందులో 85% మంది చిన్న సన్నకారు రైతులు.మొత్తం రైతుల్లో 50%కి పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని. తెలంగాణ రాష్ట్రంలో 55% పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని. వీరికి ఏడాది పొడవునా పని దొరకడం లేదని. పని దొరికిన కూలితో కుటుంబం నడవక. పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస వెళ్లి. అక్కడ మున్సిపాలిటీ కార్మికులుగా డ్రైనేజీల్లో పనిచేస్తున్న పరిస్థితి వ్యవసాయ కార్మికులకు నెలకొంది అని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉపాధి పనికి వెళ్తే సరైన కూలీ చెల్లించకపోగా. కూలి డబ్బులు సకాలంలో రావడం లేదని ఆయన అన్నారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలు జీవనభృతి ఇస్తానని హామీని తుంగలోతొక్కి, వ్యవసాయ కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, అంబానీ అదానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు వేలకోట్ల రుణాలు మాఫీ చేస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని దుయ్యబట్టారు.కానీ వ్యవసాయ కూలీలను పట్టించుకున్న నాధుడే లేదని ఆయన అన్నారు. సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించి.3 ఎకరాలలోపు భూమి కలిగిన వారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలని.గీత, చేనేత, బీడీ కార్మికులకు ఇస్తున్న నెల పెన్షన్ రూ 2000/- ప్రకారంగా



రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కూలీలకు నెలకు రూ 2000/- ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.3 నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం. ఎంపీడీవో కార్యాలయాలయాలు. కలెక్టర్ కార్యాలయాలను ఉపాధి కార్మికులతో ముట్టడిస్తామని. ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రకాష్, కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో జడ్జి పూజలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ హరిహర చతుర్రూప అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిట్టూరి రమేష్ బాబు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయ ప్రాంగణంలో అర్చన చేయడం జరిగినది. అనంతరం దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. చిట్టూరి రమేష్ బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవలె నియామకం కాగా, బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేశారు.

## తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

◆ ఎల్కలపల్లిలో బడిబాటలో డీఈఓ మాదవి



**గోదావరిఖని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యుపిఎస్ ఎల్కలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో డీఈవో మాధవి మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ కూడా విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ల ద్వారా కృత్రిమ మేధ ఉపయోగిస్తూ బోధనను ప్రవేశపెడుతున్నదని, తల్లిదండ్రులు ప్రభుత్వం వేసవికాలంలో ప్రవేశపెడుతున్న సమ్మర్ క్యాంపులను అందరూ విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలని, వేసవిలో ఎండ తీవ్రత నుంచి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లల పెంపకంలో తల్లి పాత్ర ఆవశ్యకతని వివరించారు.తర్వాత పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల విద్యాధికారి విమల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు రాములు, రేణుక, రమేష్, రాజమౌళి, రజిత, పరమేష్, ఎపిసి చైర్మన్ రఘున, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మల్లాపూర్,ఏప్రిల్ 23(జనంసాక్షి):** మండలంలోని గుండంపల్లి, ఓబులాపూర్, వాలుగొండ, గొర్రెపల్లి, వేంపల్లి గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ అంతడపుల పుష్పలత మరియు వైస్ ఛైర్మన్ నారాయణ రెడ్డి గార్లు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన శుద్ధి చేసిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతుధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ.పి.యం. రమాదేవి, ఏ.పి.యం. దేవరాజ్, సి.సి.లు. రమేష్, లక్ష్మీరాజం, రాజు వి.ఓ.ఏ. లు,పంచాయతీ కార్యదర్శులు కొనుగోలు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల దినోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు అంతర్జాతీయ ఆంగ్ల దినోత్సవాన్ని ఆంగ్ల విభాగం వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహా కవి, నాటక రచయిత విలియం షేక్స్పియర్ జన్మ,మరణ దినంగా గుర్తించబడుతు ంది. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం అనేక సాహిత్య మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఇంగ్లీష్ భాషకి సంబంధించిన ఆటలను ఆసక్తిగా ఆస్వాదించారు. ఒక పదంతో పదబంధం,స్పెల్ బీ, టంగ్ ట్విస్టర్ పదాలు,హ్యాంగ్మ్యాన్ పద ఆటల వంటివాటిలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని, ఆంగ్ల భాషపై తమ ఆసక్తిని చాటారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి ఇంగ్లీష్ యొక్క ప్రాముఖ్యత ను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ కే.వనజ, ఇంగ్లీష్ విభాగాధిపతి డా. హిమబిందు,అధ్యాపకులు వనమాల, శైలజ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# యూత్ కాంగ్రెస్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**గోదావరిఖని, (జనంసాక్షి):** స్థానిక ప్రధాన చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ నేతృత్వంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో లష్కరేతోయిబా ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహాగంవ్ వద్ద టూరిస్టులపై దాడి చేసి 27 మందిని పొట్టనపెట్టుకున్న సంఘటన యావత్ భారతదేశాన్ని కలిచి వేసిందన్నారు.ఈ సంఘటనను ఖండిస్తూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్, మహంకాళి స్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు.ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అనడానికి ఈ ఘటన నిదర్శనం అని..భారత దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగేముందు ఇలాంటి దాడులు జరుగుతుంటాయన్నారు.ఎన్నికల దృష్టి మళ్ళించి తిరిగి మేమే బాధ్యత వహిస్తున్నామని,అబద్దాలు చెప్పడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటు అని అన్నారు.ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు కాల్వ లింగస్వామి, మదరబోయిన రవికుమార్, ధీటీ బాలరాజు, తిప్పరపు శ్రీనివాస్, గట్ల రమేష్, ముస్తఫా, పెద్దెల్లి ప్రకాశ్, సింహాచలం, దూలికట్ట సతీష్, బెండ్రం రాజిరెడ్డి, బాబుమియా, గద్దం శ్రీనివాస్, సాంబమూర్తి, మోహిద్ సన్నీ, గుండేటి శంకర్, ఫజల్ బేగ్, యువజన కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గం అధ్యక్షుడు నాజిముద్దీన్, పెరుక జ్యోతి, కుడిదుల శివ, ఎన్.ఎస్.యూఐ నాయకులు దాసరి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్‌ను జనరల్ అసిస్టెంట్‌గా

◆ మార్చుతూ సర్క్యులర్ జారీ చేసిన యాజమాన్యం

**గోదావరిఖని, (జనంసాక్షి):** సింగరేణిలో జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్‌పై పని చేస్తున్న కార్మికులను ఇక నుండి వారి డిజిగ్నేషన్‌ను జనరల్ అసిస్టెంట్‌గా మా ర్పు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసికు, యాజమాన్యానికి మధ్యన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం మార్చి 7న హైదరాబాదులో జరిగిందని,ఈ స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో సింగరేణిలో ఉన్న జనరల్ మజ్దూర్ లందరిని జనరల్ అసిస్టెంట్‌గా మార్చాలని డిసెంబర్ 9న జరిగిన 11వ వేజ్ బోర్డు 4వ స్టాండ్రైజేషన్ కమిటీలో తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణిలో అమలు చేయాలని కోరిన మేరకు యాజమాన్యం బుధవారం సర్క్యులర్ జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు.ఇది కార్మికుల ఘనవిజయంగా బావిస్తూ, భవిష్యత్తులో కార్మికులందరు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు కదులుదా మని,సంస్థ పరిరక్షణ కోసం ఏఐటియుసి ఇచ్చే పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఈపీసెట్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆన్లైన్ మోడల్ ఈ పీసెట్ పరీక్షని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ మాట్లాడుతూ మోడల్ పరీక్షల వల్ల అవగాహనా పెరుగుతుందని అన్నారు. మనలో ఉన్న ప్రతిభని పరీక్షించుకోవడానికి ఇలాంటి పరీక్షలు ఉపయోగ పడతాయాని అన్నారు. సుమారు 150 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాందీపని విద్య సంస్థల డైరెక్టర్ హరిస్మరణ్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సాయి బాబా, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, మణికంఠ. నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వేసవి సెలవులు



**శంకరపట్నం ఏప్రిల్ 23(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో వివిధ పాఠశాలల విద్యార్థులు ఇళ్లకు బయలు దేరారు. శంకరపట్నం కస్తూర్బా గాంధీ బాలికల సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఇళ్లకు వెల్లారు. ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు వారిని ఇళ్లకు తీసుకెల్లరు. స్కూల్ లకు టాటా చెబుతూ వచ్చే విద్యా సంవత్సరం వరకు సెలవులను ఆస్వాదించేందుకు విద్యార్థులు ఊర్లకు తరలివెల్లారు. వేసవి సెలావుల్లో తగు జాగ్రత్తలు పాటించాలని, తల్లిదండ్రులు వారి పిల్లలను ఒక అంట కనిపెడుతూ ఉండాలని ఈతకొలను, నీటి బావుల వద్దకు వెళ్లకుండా, ఎలాంటి అపాయాలు జరగకుండా చూసుకోవాలని అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్స్ నిర్వహణ



**గంభీరావుపేట ఏప్రిల్ 24(జనంసాక్షి):** గంభరాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో, విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ అండ్ సాఫ్ట్ స్కిల్స్ అనే అంశంపైన సర్టిఫికెట్ కోర్స్‌కు సంబంధించిన ప్రారంభ సమావేశం ఆంగ్ల ఇన్చార్జ్ డాక్టర్ వై ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి ,మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న రంగంలో ఇంగ్లీష్ స్కిల్స్ చాలా అవసరమని వాటితో పాటు సాఫ్ట్ స్కిల్స్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఈ పోటీ ప్రపంచంలో ఆంగ్లంపై పట్టు సాధిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు మీ సొంతమవుతాయని తెలియజేయడం జరిగింది. అలాగే డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డాక్టర్ వై ఆంజనేయులు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో సాఫ్ట్ స్కిల్స్ ఆవశ్యకత, అత్యున్నత అవకాశాలు పెంపొందిచుకోవటంలో కీలక పాత్ర పోసిస్తాయనీ  విద్యార్థులను అగ్ర భాగాన నిలుపుతాయని మరియు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత తదితర అంశాలపై క్లుప్తంగా వివరిస్తూ ఇట్టి అద్భుత అవకాశాన్ని విద్యార్థులంరు వినియోగించుకోవలనీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, సిహెచ్ మహేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి వాణి, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ ఆది విష్ణు, శ్రీనివాస్ మహేష్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు మహోత్సవంకు హాజరైన సాలూర మండల రైతులు

**బోధన్, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు మహోత్సవం బుధవారం సాలూరు మండలంలోని రైతులు అధిక సంఖ్యలో తరలివెళ్లి అక్కడ నిర్వహించిన పలు స్టాళ్లను పరిశీలించారు. సాలూర మండలంలోని చెరుకు రైతులతో పాటు బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యుల రైతు మహోత్సవంలో పాల్గొని వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి, శాస్త్రవేత్తల ద్వారా వ్యవసాయంలో నూతన విధానాలను వారి సలహాలు సూచనల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సాలూర మండల అధ్యక్షులు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, అల్లె రమేష్, డిఆర్డిఓ ఏవో రమణతో పాటు పాలకవర్గ సభ్యులు వసంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శివ, చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిన్నటి రోజు కాశ్మీర్లో జరిగిన ఘటనపై కొవ్వొత్తులతో నివాళులు



**గంభరావుపేట ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిన్నటి రోజు కాశ్మీర్లో జరిగినటువంటి, ఉగ్రవాద దాడుల్లో మరణించిన ప్రజలకు కొవ్వొత్తులతో, అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, గ్రామ ప్రజలు పురోహితులు రాజవంతులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం

**ఆర్మూర్ ఏప్రిల్, 23 (జనంసాక్షి):** రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణములోని మామిడిపల్లి చౌరస్తా సమీపములో గల ఖాందేష్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రం కేంద్రాన్నీ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలములో బాటసారుల దాహార్తిని తీర్చడము కోసం తమ వంతు కృషి చేయాలనే ఉద్దేశ్యముతో రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారిని అభినందించారు. రక్ష సభ్యుల%శీ%దరు కలిసి వినయ్ రెడ్డి కి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, పీసీసీ మాజీ కార్యదర్శి, రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేష్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి,ఎస్. జి శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి తులసి పట్వారి, బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, మక్కల సాయినాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్ పల్లి నారాయణ, భూపేందర్, ఆవుల అశోక్, రాము, దొండి రమణ, జిమ్మీ రవి, నటరాజ్, గోక శరత్, నరేశ్, మహేష్ కళ్యాణ్, ఖాందేష్ గంగా మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా నాచుపల్లి రాజ్ కుమార్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** మండలంలోని ఎర్ధండి గల గంగమ్మ ఆలయ కమిటి చైర్మన్‌గా నాచుపల్లి రాజకుమార్, డైరెక్టర్లుగా గుజ్జుల శ్రీనివాస్, సేర గంగాధర్, గన్నారపు భాగ్యలక్ష్మి, చిలుకూరి రాజన్న నియమితులైనట్లు  దేవాదాయ శాఖ నుండి ఉత్తరువులు రాగ, బుధవారం నాడు గంగామత ఆలయంలో అమ్మ వారిని దర్శించుకొని, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగంరాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు గూడ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ సర్పంచ్ లక్కడి నర్సక్క, దాసరి రాజన్న, మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజశేఖర్, దుదిగాం గంగాధర్, నరేష్, గోపాల్ దేవాదాయ నూతన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గోదావరి వద్ద భక్తులకు కనీస ఏర్పాటు చేస్తామని, ఆలయ అభివృద్ధి కొరకు బాధపడతామని తెలిపారు.

## నేడే 'భూ భారతి' ఆర్వోఆర్ చట్టంపై అవగాహన




**శంకరపట్నం ఏప్రిల్ 23 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంలోని శ్రీ వేంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్‌హాల్లో నేడు భూ భారతి, కొత్త ఆర్వోఆర్ చట్టం (2025)పై ప్రభుత్వం అవగాహన సదస్సు నిర్వహిస్తోందని తహశీల్దార్ బత్తుల భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొనన్నున్నట్లు పెర్కొన్నారు. మండల ప్రజలు, రైతులూ ఈ కార్యకరమంలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

## మోడల్ స్కూల్‌లో పేరెంట్స్ మీట్




**శంకరపట్నం ఏప్రిల్ 23 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. 2024-25 విద్యాసంవత్సరంలో  6-9వ తరగతి వరకు SA-2 పరీక్షలు నిర్వహించి  ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఆన్లైన్ & ఆఫ్లైన్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్  వి.సరిత మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన వార్షిక పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి జరిగిన వార్షిక పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు, 100% హాజరు నమోదైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తల్లిదండ్రుల చేతుల మీదుగా బహుమతులు అలాగే ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. 6వ తరగతిలో ప్రథమ స్థానంలో ఎస్ ఉదయశ్రీ, ఉమీజ ఇరామ్లో నిలవగా ద్వితీయ స్థానంలో ఎం కీర్తన, జయదీక్షిత, 7వ తరగతులలో ఎం హర్షిత, కె ఆరాధ్య, అలాగే ద్వితీయ స్థానంలో పి అలేషిత, 8వ తరగతిలో ప్రథమ స్థానంలో జి స్వాతి, ఎస్ రక్షితలు, ద్వితీయ స్థానంలో ఐ.అక్షర, బి.హర్షవర్ధన్, 9తరగతిలో ఐ.ఇందు, టి.హర్షిత, ద్వితీయ స్థానంలో, కే.తేజేశ్వర్, ఈ.సంకీర్తనలు నిలిచారు.  100% హాజరు నమోదు చేసుకున్న విద్యార్థులు ఆర్.శివాని, జి.గీతిక రెడ్డి, ఎం.సహస్ర, కే.వైష్ణవి, బీ.మనిసాయిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రభాకర్, రాజు, శివశంకర్, సతీష్, మహేందర్, మధుకర్, కనక లక్ష్మి, నాగమణి, స్వప్న, అనిత, రజిత, వనజ, రమణారెడ్డి, సంపత్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (జనంసాక్షి):** అర్హత కలిగిన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన ఇబ్రహీం మమత రేకులషెడ్‌ను కలెక్టర్ పరిశీలించారు. తాను కూలీ పని చేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాను అని, తన భర్త మరణించాడని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం ఉన్న రేకులషెడ్‌ను తొలగించి, అదేస్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉన్నారు.

## బీజేవైఎం కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (జనంసాక్షి):** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిజాం సాగర్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ నిన్న జమ్మూకాశ్మీర్ రాష్ట్రం పాల్గహంలో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఉగ్రవాదులు యాత్రికులపై దాడి చేసేటప్పుడు వారిని హిందువులుగా గుర్తించి హిందువులను మాత్రమే దాడిచేసి చంపి, ప్రధానికి హెచ్చరికలు జారీ చేస్తున్నట్టు చెప్పడాన్ని ప్రతి హిందువు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రాంతాల పేరిట, కులాల పేరిట, భాషల పేరిట హిందువుల విడిపోతే, ఉగ్రవాదులు మాత్రం ఏ ప్రాంతం, ఏ భాష, ఏ కులము అని చూడకుండా కేవలం హిందువులు అయితే చాలు వారిని చంపేశారని ఇకపై అయినా హిందువులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రదాడినీ ఉపేక్షించేది లేదని సాధ్యమైనంత తొందరలోనే నరేంద్రమోదీ ప్రభుత్వం ఇంతకు రెట్టింపు ప్రతీకార దాడులు జరుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు, నక్సలైట్లను అణిచివేయటానికి పక్కా ప్రణాళికతో ముందుకు పోతుందని, కాంగ్రెస్ మరియు కొన్ని ప్రాంతీయపార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అయినప్పటికీ త్వరలోనే భారతదేశంలో ఉగ్రవాదులను తుదముట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నరేందర్, సంతోష్ రెడ్డి, సురేష్, ప్రవీణ్, మహేష్, రాజేష్, భూమేష్, రాజగోపాల్, బాలమని, గుణేందర్, లక్ష్మిపతి, రవీందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల ముందు నిలిచిపోయిన వరి ధాన్యపు వాహనాలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం నామాపూర్ గోదాముకు తరలిస్తే గత 4 రోజుల నుంచి ఇప్పటికి కూడా దిగుమతి చేయడం లేదు. గోదాము దగ్గర దాదాపుగా 20 నుండి 25 లారీలు వరిధాన్యపు లోడ్‌తో ఆగిఉన్న నేపథ్యంలో విషయం తెలిసి ఈరోజు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి గోదాముకు వెళ్లి గోదాం ఇన్చార్జి అధికారి చిట్టి బాబు గారితో మాట్లాడగా పెద్దపెల్లి నుండి హమాలీలు రావాలని, వారు ఈరోజు వస్తారని అంటున్నారు. మహిళా గ్రూపుల ద్వారా ధాన్యపు నిర్వహణ జరుపుతున్న ప్రభుత్వం ఒక పక్క నిర్వాహకులను, ఇటు రైతులను ఇబ్బంది చేస్తున్న పరిస్థితి ఉన్నది. అధికారులు ఏ ఊరిలో కొనుగోలు చేసిన వడ్లను ఆ ఊరి హమాలీలను తీసుకువచ్చి దిగుమతి చేసుకోవాలని చెప్పడంతో వడ్ల కొనుగోలు నిర్వహణ చేస్తున్న నిర్వాహకులు వారి ఊరి నుండి హమాలీలను తీసుకొని గోదాముకు వెళ్లడంతో కొనుగోలు జరుగుతున్నటువంటి సెంటర్లలో కొనుగోలు నిలిచిపోయే పరిస్థితి కనబడుతుంది. ప్రభుత్వం రేపటి వరకు ఆగిఉన్న లారీలు అన్నీ కూడా అన్లోడ్ చేయకుంటే ఎల్లుండి రైతులతో పెద్ద మొత్తంలో నిరసన తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యండి.జహంగీర్, పర్దిపేట వెంకటేష్, దుర్గాప్రసాద్, తుమ్మనపల్లి శేఖర్ చారి, ప్రవీణ్ కుమార్, రాములు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన స్మశాన వాటిక దారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం
- సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్ పక్కన సర్వే నెంబర్ 793/A/2, 793/B లలో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికకు ఉన్నదారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారని సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో దీనిపై రెవెన్యూ అధికారులు అక్కడ బోర్డును ఏర్పాటు చేసి తొమ్మిది ఫీట్ల దారి స్మశాన వాటికకు ఉంచాలని చెప్పినప్పటికీ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును సైతం తొలగించి స్మశాన వాటిక దారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారన్నారు. దీనిపై హుజురాబాద్ ఆర్డిఓకు, జమ్మికుంట తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా బుధవారం తహసిల్దార్ స్మశాన వాటిక దారి కి సంబంధించి ఎంపీఆర్ గార్డెన్ యజమానిని పిలిచి ఇది స్మశాన వాటిక దారిని ఎందుకు కబ్జా చేశారు అని అడిగారన్నారు. ఈ బోర్డును ఎవరు తొలగించారని అడిగితే సమాధానం లేదని దీనిపై తక్షణమే చర్యలు తీసుకొని స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోయినట్లయితే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి కూడా వెనుకాడనని సిలివేరు శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ బాబు, ఆర్ఐ. శంకర్, సర్వేయర్ మనోజ్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా చలిమెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు

**కథలాపూర్, ఏప్రిల్ 23(జనంసాక్షి):** కథలాపూర్ మండల కేంద్రంలోని వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. టపాకాయలు పేల్చి కేకుకట్ చేసి స్వీట్‌పంపిణీ చేయడంజరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.నాయకులు ప్రతినిధులు, మండల రైతు సంఘ అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, కిరణ్ రావ్, మామిడిపల్లి రవి, విద్యాసాగర్ రావు, ముస్కూరి కిరణ్, వెంకటేశ్వర్లరావు, బాలు, జలంధర్, ప్రతాపరెడ్డి, రమేష్ నరేందర్ రెడ్డి కల్లెడ శంకర్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించుకోవలి

- యామపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23(జనంసాక్షి):** రైతు కొనుగోలు కేంద్రాలలో రైతులు దాన్యం విక్రయించుకోవలని యామపూర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. ఈ మేరకు బుధవారం మండలోని వేములకుర్తి గ్రామంలో సహకార సంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, స్ధానిక నాయకులతొ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని, ప్రభుత్వం అందిస్తున్న రూ 2320 క్వింటాలు గిట్టుబాటు ధర పోందలని ఆయన సుచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ అరె గంగారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్ ,విండో డైరెక్టర్ లు గుమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్, నాయకులు పెంట లింబద్రి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, నాయకులు నాంపల్లి వెంకటాద్రి గుజ్జె గంగాధర్, అన్నారపు రాజరెడ్డి, పట్నం నర్సయ్య ,రాధరపు దేవదాస్, బుర్రి ముత్యం, దేశెట్టి రవి, తరి రామానుజం, పుప్పాల రాజేష్ రాజేష్ ,విండో సీఈవో నేమురీ మహేందర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తాడ్వాయి ఎంపీడీవో



**తాడ్వాయి (జనంసాక్షి):** తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం రోజున మండల ఎంపీడీవో సాజిత్‌అలీ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని బుధవారం రోజున ప్రారంభించారు. ఎండలు ఎక్కువగా రావడంతో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది గ్రామ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు .

## 2వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (జనంసాక్షి):** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పార్ట్ టైం అధ్యాపకులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో రెండో రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్ టైం అధ్యాపకుల ఆధ్వర్యంలో మంగళవారం కాశ్మీర్ పహల్గావ్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ విద్యార్థులతో క్యాంపస్ ఆవరణలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలలో తమ సర్వీసులకు వెయిటేజీ ఇవ్వాలన్నారు. వెంటనే తమకు మినిమం టైమ్స్ స్కేల్ అమలుచేయాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన పోరాటాన్ని గుర్తించి తక్షణమే తమకు న్యాయం చేయాలని పార్ట్ అధ్యాపకులు కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డికి వినతిపత్రం అందించారు. మీ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనివర్సిటీల జాయింట్ సెక్రెటరీ డా.ఇంద్రకరణ్ రెడ్డి, డా.కనకయ్య, డా.శ్రీను కేతవాత్, డా.రమేష్, డా.శ్రీకాంత్ గౌడ్, డా.పోతన పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

◆ నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ప్రతినిధి (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి డిఎస్‌పి, సిఐలను, ఎస్‌ఐలను అడిగి కేసు ఫైల్స్‌ను పరిశీలించడం జరిగినది. సమగ్ర విచారణతో నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు కట్టుబడి పని చేయాలి. రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు. నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితకి లోబడి వుండాలని, గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ విషయంలో ఎస్ఓపి తప్పకుండా పాటించాలి అనే విషయాలపై తగు సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ తో త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ పోర్న్ ఏరియాగా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలని. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కే నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి డీఎస్పీలు శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం-2025

◆ అవగాహన సదస్సు హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్




**కథలాపూర్, ఏప్రిల్ 23,(జనంసాక్షి) :**కథలాపూర్ మండలంలోని తెలంగాణ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం-2025 గురించి అవగాహన సదస్సు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డిఓ జీవాకర్, ఎమ్మార్వో వినోద్ మాట్లాడుతూ ధరణి పోర్టర్ వల్ల ఎంతోమంది రైతులు తమ వద్దకు వచ్చి తమ గోడును వెళ్ళబోసుకున్నారని కానీ మేము ఏం చేయాలని నిస్సాయస్థితిలో ఉండే వారిమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఇప్పుడు ఈ ప్రభుత్వం పోర్టర్ వల్ల ఆ సమస్యలు తీరుతాయని రైతులకు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, అగ్రికల్చర్ ఏ.ఈ.ఓ.యోగిత, అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మరియు రైతులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై గత ప్రభుత్వం విడుదల చేసిన ధరణి పోర్టర్ వల్ల తాము ఎదుర్కొన్న సమస్యలను ఇట్టి అవగాహన సదస్సు వేదికగా తమ బాధను వెల్లబోసుకున్నారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన భూభారతి ద్వారా తమ సమస్యలన్నీ తీరుతాయని ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఎనుముల రేవంత్ రెడ్డికి , అలాగే కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పేద దళితులకు సర్వే చేసి పెట్టాలి ఇవ్వాలి

◆ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్



**గాంధారి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు భూభారతిలో దళితులకు సర్వే చేసి పట్టాలి ఇవ్వాలని బుధవారం గాంధారి మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ.. గత సంవత్సరాల కొద్దీ సాగు చేస్తున్న ప్రభుత్వ భూములను భూభారతిలో సర్వే నిర్వహించి సాగుదారులకు పట్టాలు చేయాలని అన్నారు. ఇటువంటి భూములపై చాలా రోజుల నుండి అక్కడున్న పెత్తందారులు మాతృ సంఘం శివారులో 119, 175, సర్వే నెంబర్లు దాదాపు 80 ఎకరాల భూమి 50 మంది వరకు దళిత గిరిజనులు సాగు చేసుకుంటున్నారు. అక్కడున్న పెత్తందారులు మాత్రం ప్రతిరోజు దళిత గిరిజన రైతులకు వేధిస్తున్నారు. కోర్టు పేరుతో పోలీసుల భయంతో వేధిస్తుంటే ఈ యొక్క నుంచి ఊరుకునేది లేదని గిరిజన సంఘం రైతు సంఘాలు చాలా రోజుల నుండి పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వ అధికారులు పెత్తందారులకు వత్తాసు పలుకుతూ వీళ్ళ భూమిని గుంజే ప్రయత్నం జరుగుతాఉంది. కావున ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతిలో సర్వే నిర్వహించి సాగుదారులను గుర్తించి వారికి పట్టా పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిలు, సంగవ్వ, స్వప్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బేకరీలు హోటల్స్‌లు తనఖీ నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పలు బేకరీలు, హోటల్లో తనిఖీలు నిర్వహించారు. నిల్వ ఉంచిన చికెన్ మరియు ఇతర ఆహార పదార్థాలను గుర్తించి దుకాణ యజమానులకు 5,500/- రూపాయలు జరిమానా విధించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ప్రతి హోటల్స్,రెస్టారెంట్స్ మరియు బేకరీలు మీయొక్క దుకాణాలు మరియు వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రంగా ఉన్నటు వంటి ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, ప్రదీప్,సుధీర్, సద్దాం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఎలగందుల మల్లేశం రాజేశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మల్లేశం మాట్లాడుతూ పెళ్లిరోజు, జన్మదిన వేడుకలకు ఎలాంటి వృధా ఖర్చులు చేయకుండా ఇలాంటి అనాధ పిల్లలకు వికలాంగులకు అన్నదానం చేయాలని, అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజకుమార్. బిజెపి నాయకులు కందునూరి కుమార్, కొలిపాక రవీందర్,సుంక వేణు,చొప్పరి సుమన్, శివ, రమేష్, పునరావాస కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఛత్తీస్ ఘడ్ కర్రెగుట్టలో కాల్పులు నిలిపివేయాలి



**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కాల్పుల విరమణ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర గడ్చిరోలి,తెలంగాణ, ఒడిస్సా రాష్ట్ర అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని గత కొన్ని రోజులుగా దేశంలోని మేధావులు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులు, రచయితలు, ఎడిటర్లు, రాజ్యాంగాన్ని ఐదవ షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ పెసా చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసి హననాన్ని ఆపి వేయాలని, మావోయిస్టు ఉద్యమకారులను హతమార్చడాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాలని కగార్ ఆపరేషన్ ఆపివేసి కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు విధి ఖరారు చేయాలని గతంలో లేఖ ద్వారా, బస్తర్ టాకీస్ అనే యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో నిన్న మావోయిస్టు పార్టీ ఉత్తర, పశ్చిమ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ రూపేష్ వెల్లడించినప్పటికి నిన్నటి నుండి చత్తీస్ ఘడ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట చుట్టూ పదివేల మంది సాయుధ పోలీసు బలగాలను హెలికాప్టర్లు, డ్రోణులను మోహరించి ఆదివాసులను, మావోయిస్టులను హతమార్చే లక్ష్యంతో జరుగుతున్న దాడిని నిలిపివేసి శాంతి చర్చలు వెంటనే కొనసాగించాలని కోరారు. సమావేశంలో పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, యాదవనేని పర్వతాలు, సత్యనారాయణ, కె. విశ్వనాథ్, బాలసాని రాజయ్య, గాండ్ల మల్లేశం, మార్వాడీ సుదర్శన్, రామిల్ల బాపు, ముడిమడుగల మల్లయ్య, పొన్నం రాజమల్లయ్య, వెల్తురు సదానందం,రత్న కుమార్,పులిపాక రవిందర్,పుట్ట రాజన్న పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కంటి వైద్య శిబిరం

◆ ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్



**గాంధారి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** మండలం ముదేల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లోని ఆరు సంవత్సరాల్లో పిల్లలకు కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తిస్తున్నట్లు చెప్పారు. దృష్టి సమస్యలు ఉన్న వారిని హైదరాబాద్, సిఫారసు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలు జాగ్రత్త తండ్రులకు సూచన

◆ మండల విద్యాధికారి శ్రీహరి




**గాంధారి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల జువ్వాడి, గ్రామ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు ప్రొఫెసర్ జయ శంకర్, సార్ బడిబాట కార్యక్రమం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రేపటి నుండి మొదలయ్యే వేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా ఉంచాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి వి.శ్రీహరి తెలియజేశారు. జెడ్పిహెచ్ఎస్, ఈపీఎస్, గౌరారం కలాన్‌లో నిర్వహించిన, తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొని పిల్లలకు ప్రొగ్రెస్ కార్డ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోలత జవ్వాడి, ఉపాధ్యాయుడు ప్రకాష్, రాములు, పాఠశాలల ఉపాధ్యా రామరావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.